కర్నూలు | నంద్యాల
వార్త
28 జనవరి, 2024 ఆదివారం పేజీలు 4

# ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే నాధుడే లేడు : టీజీ భరత్



**కర్నూలు న్యూసిటి, జనవరి 27, ప్రభాతవార్త:** విఫరీతమైన దోమల ద్వారా కర్నూలు ప్రజలు తీవ్ర అందోళన చెందుతున్నా ప్రజా ప్రతినిధులు, అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ టీజీ భరత్ అన్నారు. శనివారం నగరంలోని 11వ వార్డులో స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన దోమలపై దండయాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలకు ఆలఖ అవుట్‌లు పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నగరంలో ఎటుచూసినా దోమలు స్వైర్యవిహారం చేస్తున్నాయని చెప్పారు.ప్రజల నుండి పన్నులు వసూలు చేస్తున్న ప్రభుత్వం శానిటేషన్ పనులు చేసి దోమలను తరిమికొట్టడంలో విఫలమైందని మండిపడ్డారు. తమ ప్యాక్టరీ నుండి హైపో ద్రావణం ఉచితంగా ఇస్తామని చెప్పినా మున్సిపల్ అధికారులు తీసుకునేందుకు స్పందించలేదని చెప్పారు. రాజకీయ ఒత్తిళ్ళతోనే అధికారులు స ్పందించలేదని అర్థమవుతుందన్నారు. కర్నూలులోని నాయకులు ప్రజలకు మంచి చేయాలని చేసేవాళ్ళను ప్రొత్సహించరని చెప్పారు. అందుకు తానే స్వయంగా ఆదివారం నుండి మౌర్యఇన్‌లో ప్రజలకు ఉచితంగా హైపో అందించాలని నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. జోహారాపురంలో ఇటీవల 14 ఏళ్ళ బాలుడు జ్వరంతో చనిపోయారని చెప్పారు. అందుకే ప్రజలందరు ఎన్నికల సమయంలో ఏవరు మంచి వారో గమనించి ఓటు వేయాలన్నారు. లేదంటే ప్రజలు తీవ్రవంగా నష్టపోతారన్నారు. కర్నూలులో 700 కోట్లు అభివృద్ధి జరిగిందని చెప్పుకుంటూన్నారని అది ఎక్కడ కనిపించడం లేదనా ్నరు. ఏ వీధికి వెళ్లినా ప్రజలు సమస్యలే చెబుతున్నారని చెప్పారు. ఎలాంటి అభివృద్ధి చేయకుండా కులం పేరు చెప్పి ఓట్లు అడుతారన్నారు. తెలుగుదేశం పార్టీ తీసుకువచ్చిన సూపర్ 6 పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగం ఉంటాదన్నారు. ఈకార్యక్రమంలో వార్డు ఇంచార్జీ మెహబూబ్ ఖాన్, ఈశ్వర్, సలీం, మున్ని, ఫర్జానా, సభా, అనంతయ్య, పెంచలయ్య, అనంతయ్య, చిన్నమ్మ, ఖాజా, ముస్తఫా, తదితరులు పాల్గొన్నారు.

## మధుర, జ్ఞానవాసిలపై
# మోడీ దృష్టిపెట్టాలి



**కర్నూలు విద్య, జనవరి 27, ప్రభాతవార్త:** దేవాలయాల సంరక్షణకు, అభివృద్ధికై విధి వంచించిన ప్రధాని మోడీ మధుర, జ్ఞానవాసిలపై మోడీ దృష్టిపెట్టాలని, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర కోరారు. భారతదేశంలోని హిందువులు అరాధించే ప్రధానమైన ఆలయాలు అయోధ్య మధుర, జ్ఞానవాసి ప్రదేశాలు పవిత్రమైనవని నగరూరు పేర్కొ న్నారు. శనివారం నగరంలోని 46వ వార్డు నరసింహారెడ్డినగర్‌లోని రైల్వేస్టే షన్ ఎదురుగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పండ్లు పంపిణి చేయడం జరిగింది. అనంతరం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర మాట్లాడుతూ అయోధ్యలోని రామాలయ నిర్మాణం బాలరాముని విగ్రహ ప్రతిష్ట భారత ప్రధాని మోడీ చేపట్టడం వల్ల హిందువులలో పెద్ద ఎత్తున మోడీ పాలనపై నమ్మకం ఏర్పడిందని మధు రలోని శ్రీకృష్ణ జన్మస్థలం, కాశీలోని జ్ఞానవాసిని ప్రధాని దృష్టిపెట్టాలని కోరారు. శివుడు, కృష్ణుడు రాముడు దేవుళ్ళు కాశీ, మధురా అయోధ్య హిందువులు పవిత్రమైన ఆలయాలుగా తరతరాలుగా భావిస్తారు కనుక భవిష్యత్తు తరాలకు ఎలాంటి వివాదాలు లేకుండా ప్రధాని దృష్టిసారించాలని కోరారు. కార్య క్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళీనాయుడు, బిజెపి జిల్లా కార్యదర్శి కోటి యాదవ్, అధికార ప్రతినిధి గోరంట్ల రామాంజనేయులు, ట్రెజరర్ లోకేశ్వరయ్య, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు నూర్ వలి ఖాన్, శివ, శ్రీనులు పాల్గొన్నారు.

# డోన్‌లో 'ఫోర్‌కోర్ట్స్' కాంప్లెక్స్



• వివరాలు 2లో

**డోన్, జనవరి 27, ప్రభాతవార్త :** డోన్ ప్రాంత ప్రజల అర్ధశతాబ్దినాటి కల నెరవేరింది. సబ్‌కోర్టు ఏర్పాటుచేయాలన్న ఈ ప్రాంత ప్రజలు, న్యాయవాదులు ఏళ్ళతరబడి చేసిన పోరాటాలకు రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజారెడ్డి నేతృత్వంలో వైకాపా ప్రభుత్వంలో నెరవేరింది. డోన్‌కు సబ్‌కోర్టును మంజూరు చేయడంతోపాటు 23.5కోట్ల రూపాయలతో ఫోర్ కోర్ట్స్ కాంప్లెక్స్‌ను నిర్మించేందుకు ఏకంగా నిదులను సైతం మంజూరు చేసారు. సబ్‌కోర్టు మంజూరుతోపాటు నిదులు కూడా కోర్టు భవనాలను దాదాపు 2ఎకరాల విస్తీర్ణంలో నిర్మించేందుకు నిదులతోపాటు పాలనాపరమైన అనుమతులు లభించడంతో కోర్టు భవనాల సముదాయం నిర్మాణానికి శంకుస్థాపన చేసే కార్యక్రమాన్ని డోన్ బార్ అసోషియేషన్ న్యాయవాదులు ప్రెసిడెంట్ రేగటి రాజశేఖర్‌రెడ్డి ఆద్వర్యంలో కర్నూలు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి శ్రీనివాసరావు సౌజన్యంతో శనివారం అట్టహాసంగా ఆర్బాటంగా సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు.

**రూ.23.5కోట్లతో కోర్టు భవనాల సముదాయం**
**శంకుస్థాపనకు హాజరైన హైకోర్టు జడ్జిలు, మంత్రి బుగ్గన**
**36ఎకరాల్లో ఆటోనగర్‌కు శంకుస్థాపన చేసిన బుగ్గన**
**చరిత్ర మరువని అభివృద్ధి కార్యక్రమాలతో బుగ్గన**
**ఆర్దశతాబ్దినాటి కల నెరవేరిందన్న బార్ ప్రెసిడెంట్**

శంకుస్థాపన చేసిన హైకోర్టు జడ్జిలు, మంత్రి బుగ్గన రూ. 23.5కోట్లతో డోన్‌లో నిర్మించనున్న ఫోర్‌కోర్ట్స్ భవన సముదాయ శంకుస్థాపన చేసే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైకోర్టు జడ్జి మరియు కర్నూలు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి అయిన జస్టిస్ సురేష్‌రెడ్డి, ఆహ్వానితులుగా హైకోర్టు జడ్జిలు శ్రీనివాసరెడ్డి, హరినాథరెడ్డిలతోపాటు బార్ అసోషియేషన్ ఆహ్వానంమేరకు ప్రత్యేక ఆహ్వానితులు రాష్ట్ర ఆర్థికశాఖా మంత్రి బుగ్గన రాజారెడ్డి, కర్నూలు జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి శ్రీనివాసరావులు హాజరయ్యారు. భూమిపూజను వేదమంత్రాల సాక్షిగా సాంప్రదాయ బద్ధంగా నిర్వహించిన అనంతరం జస్టిస్ సురేష్‌రెడ్డి, మంత్రి బుగ్గనలకు ఫోర్ట్‌కోర్ట్స్ భవనాల బ్లూప్రింట్‌ను ఇంజనీరింగ్ అధికారులు వివరించారు. శంకుస్థాపన అనంతరం న్యాయవాదలు దశాబ్దాలుగా సబ్‌కోర్టు కోసం రిలేదీక్షలు, ధర్నాలు, ర్యాలీలు ఎన్నో చేసారని చివరికి బుగ్గన రాజారెడ్డి కృషితో నెరవేరినందుకు డోన్ బార్ ఆయనకు ఎంతో రుణపడి వుంటుందన్నారు.

## బెలుం గ్రామంలో..
# తాగునీటి ఎద్దడి

**- ఇంటింటికి కుళాయి కలగా మారిందంటున్న కాలనీవాసులు**



**కొలిమిగుండ్ల, జనవరి27, ప్రభాతవార్త:** వైసీపీ ప్రభుత్వం ప్రధాన మంత్రి జలజీవన్ మిషన్ కింద ఇంటింటికి కుళాయి కనెక్షన్ అందించి తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపడుతున్నట్లు ప్రకటిస్తున్నా క్షేత్రస్థాయిలో తాగునీటి సమస్యలు తప్పడంలేదు. పాలకుల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం కారణంగా ప్రజలు తాగు నీటి కొరత ఎదుర్కొక తప్పడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. కొలిమిగుండ్ల మండలం బెలుం గ్రామంలోని బిసి కాలనీలో ఎంతో కాలంగా తాగునీటి సమస్య వేధిస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి జలజీవన్ మిషన్ కింద నిధులు మంజూరైన కాలనీవాసుల సమస్యలు అధికారులు పరిష్కరించలేకపోతున్నారు. దీంతో బిసి కాలనీవాసులు తాగునీటి కోసం గంటల తరబడి వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొందని వాపోతున్నారు. ఉన్నతాధికా రులైనా జోక ్యం చేసుకుని బెలుం గ్రామంలోని బిసి కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## నీలకంఠా..
# నమోస్తుతే..!



**- మారుమ్రోగిన శివనామస్మరణం**
**- అశేష భక్తుల నడుమ కదిలిన మహారథోత్సవం**
**- రథోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు** 2లో

**ఎమ్మిగనూరు క్రైం, జనవరి 27 ప్రభాతవార్త:** హర..హర మహదేవ శంభో శంకర..మము చల్లంగ బ్రోవుమయ్యా..నీలకంఠ అంటూ దిక్కులు పిక్కటిల్లేలా నామస్మరణంతో నీలకంఠేశ్వర స్వామి రథోత్సవం ఎమ్మిగనూరు పట్టణంలోఅంగరంగ వైభవంగా జరిగింది. శనివారం వేద పండితుల మంత్రోచ్ఛారణ.. మంగళవాయిద్యాల నడుమ సాగిన శ్రీనీలకంఠేశ్వర స్వామి రథోత్సవం భక్తజన సంద్రంగా మారింది. అశేష భక్తుల హర్షద్వానాల మధ్య జాతర సంబరం అంబరాన్నంటింది. సాయంత్రం 6గంటలకు మొదలైన మహా రథోత్సవంలో దాదాపు లక్షల్లో భక్తులు పాల్గొన్నారు. ముందుగా ఆలయంలో కొలువైన శ్రీనీలకంఠునికి పురోహితులు విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం తేరుబజారు వరకు ఉత్సవమూర్తి ముక్కంటిని ఊరేగింపుగా తీసుకొచ్చారు. స్వామిని పీఠంపై అధిష్టింపజేసి హోమం చేపట్టారు. పూర్ణకుంభంతో స్వామికి నైవేద్యం సమర్పించి హోమం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం ఉత్సవమూర్తిని మహారథోత్సవంపై అధిష్టింపజేసి హారతిపట్టారు. ఆ తర్వాత భక్తజనుల మధ్య శివనామ స్మరణములతో రథం కన్నులపండువగా ముందుకు కదిలింది. రథం లాగి స్వామి కృపకు పాత్రులయ్యేందుకు భక్తులు పోటీ పడ్డారు.



## శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న
# హైకోర్టు న్యాయమూర్తి

**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి27, ప్రభాతవార్త :** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను శనివారంనాడు ఏపి హైకోర్టు న్యాయమూర్తి వెంకట జోతిర్మయి ప్రతాప్ కుటుంబ సమేతంగా శ్రీశైల మల్లన్న దర ్శనార్థమై ఆలయం వద్దకు చేరుకున్నారు. వారికి ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయబద్ధంగా ఆలయ ఈఓ పెద్దిరాజు, అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు. తదనంతరం వారు శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. తదుపరి అమ్మవారి అశీర్వచన ప్రాకార మండపంలో వేదపండితులు వేదాశీర్వాచనాలు వల్లించగా అర్చకస్వాములు తీర్థప్రసాదాలను అందించారు. తదుపరి వారికి శేష వస్త్రములతో సత్కరించి లడ్డూ ప్రసాదాలు అందించారు. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు.



**అంతర్జాలం టికేట్టు మాయా ఏమిటి స్వామి....?**
**దర్శనం టికేట్ల జారిలో లోగుట్టు మంత్రం సాగుతుందా...?**
**టికేట్టు స్కానింగులో వెలుగు చూసిన వైనం...!**

# శ్రీశైల మల్లన్న క్షేత్రమా మజాకా..!



2లో

**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి27, ప్రబాతార్త :** అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహపుణ్యక్షేత్రం అంటే భక్తులకు అత్యంత భక్తి విశ్వాసం. తెలుగు రాష్ట్రలే కాకుండా ఇతర రాష్ట్రల నుండి కూడా మల్లన్న దర్శన బాగ ్యం కోరకు భక్తులు పెద్ద సంఖ్యాలో తరలివస్తుంటారు. ఈక్రమంలోనే దేవస్థానం భక్తులకు అణువుగా శ్రీస్వామివారి అబిషేకం, స్పర్శదర్శనం, శ్రీఅమ్మవారి కుంకుమార్చన, నిత్యగణపతిహోమం, రుద్రహోమం, చండీహోమం, మృత్యుంజయహోమం, శ్రీవల్లీ దేవసేనాసమేత సుబ్రహ్మణ్యస్వామివారి నిత్యకల్యాణం, శ్రీస్వామిఅమ్మవార్ల కల్యాణోత్స వం, వేదాశీర్వచనం, అలయప్రాంగణంలో గోపూజసేవ, తదితర పూజలను అందుబాటులో ఉంచింది. భక్తుల సౌకర్యార్థమై అందరికి అందుబాటులో ఉండే విధంగా టికేట్లు జారి అంతా 9అండ్9 సాఫ్ట్‌వేర్ ద్వారా అన్‌లైన్ టికేట్లును జారి చేయడం జరుగుతుంది. గతంలో 2017 వ సంవత్సరంలో శ్రీశైలదేవస్థానంలో కొందరు సిబ్బంది అంతర్జాలం యాయను సృష్టించి అబిషేకం సేవ టికేట్స్‌లో రమారమి కోట్లది రూపాయలు అక్రమాలు జరిగాయని ఏసిబి అదికారులు నిగ్గు తెల్చి అప్పుడు అక్రమాల్లో వాటాదారులు ఏవరైతే ఉన్నారో కొంత మంది శాశ్వత ఉద్యోగులను విదుల్లో నుండి తోలగిస్తూ దేవదాయశాఖ కమీషనర్ ఉత్తర్వులను జారి చేసిని సంఘటనలు కూడా లేకపోలేదు. గతంలో ఏసిబి జాబితాలో ఆరోపణలు ఎదుర్కొన్న కొందరు ఉద్యోగుల తమ పరపతి, పలుకుబడిని ఉపయేగించి యధావిధిగా మరల శ్రీశైలక్షేత్రంలోనే విధుల్లో కోనసాగడం గమనార్హం. ఈ నేపధ్యాంలోనే హైదరబాద్‌కు చేందిన ఓ భక్తుడు శ్రీశైల మల్లన్న దర్శనార్థమై శనివారంనాడు శ్రీశైలం వచ్చారు. గోసేవా టికేట్టు అంతర్జాలంలో తీసుకోవడం జరిగింది. ఈక్రమంలోనే భక్తుడు తన వద్ద ఉన్నా టికేట్టును తీసుకోని అలయ ప్రవేశంకు వెళ్లుచుండగా టికేట్టు స్కానింగ్ వద్ద స్కానింగ్ కాకపోవడంతో విషయం బట్టబయలు అయింది. ఈ విషయం కాస్తా ద్వితీయ, తృతీయ స్థాయి అదికారులకు తెలవడంతో జరిగిన తప్పిదం బయటకు పోక్కకుండా భక్తున్ని గోసేవా పూజకు అనుమతించారు. అంతర్జాలం టికేట్టులో గత ఏడాది తేది, ఈ ఏడాది తేదిలు వెలుగు ..

# మాలపల్లి..కోసిగి రోడ్డుకు మహార్దశ..



2లో

**:-ఏళ్ల నుండి మాలపల్లి జంక్షన్ నుంచి కోసిగికి సరైన రోడ్డు లేని దుస్థితి..**
**:-రూ.4 కోట్లతో 9.2 కి.మీ రోడ్డు మంజూరు..**
**:-దశాబ్దాల పల్లెపాడు, చింతకుంట గ్రామస్తుల కల సాకారం..**
**:-బీటీ రోడ్డుకు ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి భూమిపూజ..**

**కోసిగి, జనవరి 27, ప్రభాతవార్త :** ఎన్నో ఏళ్లుగా మాలపల్లి జంక్షన్ నుండి కోసిగికి రోడ్డు సౌకర్యం లేకపోవడంతో చింతకుంట, పల్లెపాడు గ్రామస్తులు అనేక ఇక్కట్లకు గురయ్యేవారు..మాలపల్లి నుండి కోసిగికి రావాలంటే చుట్టూ దొడ్డి బెళగల్ మీదుగా సుమారు 18 కిలోమీటరు ప్రయాణం చేయాల్సి వస్తుంది.. అదే మాలపల్లి పల్లెపాడు మీదుగా 10కి.మీలు మాత్రమే ఉండడంతో పాటు అది కొన్ని ఏళ్ల నుండి శిధిలావస్తుకు చేరుకుని కనీసం ద్విచక్ర వాహనం సైతం వెళ్లేందుకు కూడా అవకాశం లేకపోయింది.. దీంతో ఈ మార్గంలో ఉండే పల్లెపాడు, చింతకంట గ్రామస్తులు పలుమార్లు అధికారులకు విన్నవించినప్పటికి ఫలితం కనిపించలేదు.. అంతేకాక ఎమ్మిగనూరు నుండి వచ్చే బస్సులు సైతం ఈ మార్గంలో రాకపోవడం దొడ్డిబెళగల్ మీదుగా వస్తుండడంతో ప్రయాణికులు అధిక ఛార్జిలు చెల్లించలేక పోయేవారు.. ముఖ్యంగా రహదారి లేకపోవడంతో ప్రజలు అవస్థలుపడే వారు.. కాగా ఈ రోడ్డు పరిస్థితిని చూసి ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి రోడ్డు నిర్మాణం చేపడుతానని మాట ఇవ్వడంతో ఇచ్చిన మాటను నిలుపుకునేందుకు శనివారం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి కోసిగి మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డితో కలసి మాలపల్లి జంక్షన్‌వద్ద బీటి రోడ్డుకు భూమి పూజను నిర్వహించారు..ఈ పనులు కూడా వెంటనే చేపట్టే విధంగా ఎంఎల్ఎ ఆర్‌అండ్‌బి అధికారులకు సూచించారు.. అంతేకాక దొడ్డిబెళగల్ రోడ్డు కూడా శిధివస్తుకు చేరడంతో సుమారు రూ.2.50 కోట్లతో 6 కిలోమీటర్లు హైఇంపాక్టు రోడ్డును వేయడం కోసం కూడా ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి బెళగల్ వద్ద భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు.. బెళగల్ రోడ్డుకు సంబంధించి 15-0 నుండి 18-0 వరకు, 3 కి.మీ, అలాగే 20-0 నుంచి 23-0 వరకు మరో 3కి.మీ అనగా..

## ఏపీ కార్యవర్గంలో
# ఆదోనివాసులు ఎంపిక

**- కృతజ్ఞతలు తెలియజేసిన కార్యవర్గ సభ్యులు**



**ఆదోనిలీగల్, జనవరి27, ప్రభాతవార్త;** గుంటూరులో ఆర్యవైశ్య ఫంక్షన్‌హాల్‌లో శనివారం జరిగిన ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవంలో పట్టణానికి చెందిన పలువురు ఎంపికయ్యారు. వైస్ ప్రెసిడెంట్‌గా విట్టా రమేష్‌కుమార్, కార్యనిర్వాహక సభ్యులుగా టి.జి.రాంప్రసాద్, ఎం.రాంప్రసాద్‌లను ఎన్నుకున్నరు. ఈ మేరకు ఎన్నుకున్న రాష్ట్ర నాయకులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కర్నూలు జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ ఎం.బద్రీనాథ్, సెక్రటరీ జె.పి.ఫణిభూషణ్, కర్నూలు జిల్లా ఆర్యవైశ్య మహిళా మండలి ప్రెసిడెంట్ ఎం.వినూత, ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ వి.టి.ప్రకాష్, సెక్రటరీ కె.వేణుగోపాల్‌లు పాల్గొన్నారు.

## రా..కదలిరా...బాబుగారి బహిరంగ సభను
# విజయవంతం చేయండి

**- టిడిపి అధ్యక్షులు బిటి నాయుడు**



**కర్నూలు న్యూసిటి, జనవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి కొనసాగిస్తున్న అప్రజాస్వామిక పాలనతో అన్నివర్గాల ప్రజలు అన్నివిధాల నష్టపోయి అన్యాయాలకు గురయ్యారని వారి అన్యాయాలను, అప్రజాస్వామిక విధానాలను ప్రజలకు తెలియజెప్పి వారిని చైతన్యపరిచేందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబుబు నాయుడు 28వ తేది కర్నూలు పార్లమెంటు పరిధిలోని పత్తికొండ నియోజకవర్గంలో రా..కదలిరా..బారీ బహిరంగ సభకు వస్తున్నారని ప్రజలంతా పాల్గొని సభను విజయవంతం చేయాలని కర్నూలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు బిటి నాయుడు, టిడిపి జాతీయ అధికార ప్రతినిధి జి.దీపక్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఈసందర్భంగా వారు జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు ద్రోహం చేశారని ఏ వర్గం వారు కూడ ప్రశాంత జీవనం గడిపేలా లేకుండా చేసి తాను బటన్ నొక్కి పథకాలు అమలుచేస్తున్నానని పేరుకు మాత్రమే ప్రచారం చేసుకుంటూ కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని తన ప్రచారం కోసం వినియోగించుకొని రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చేశారని విమర్శించారు. రైతుల మోటార్లకు మీటర్లు బిగిస్తు వారిని వేధింపులకు గురిచేస్తున్నారనిపేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ ప్రతి జనవరిలో విడుదల చేస్తానని చెప్పి నిరుదో ్యగులను మోసం చేశారని తెలిపారు.

## రోడ్డు ప్రమాదములో మహిళ మృతి



**నంద్యాల, జనవరి 27,ప్రభాతవార్తప్రతినిధి** పాణ్యం మండల కేంద్రము వద్ద జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదము జరుగడముతో మహిళ మృతి చెందినది.పాణ్యం మండల కేంద్రము తిరుమల గిరికాలనీ ఎదురుగా మహిళ రోడ్డు దాటుతుండగా ఎదురుగా కారు వచ్చి ఢీకొట్టింది.దీనితో మహిళ అక్కడిక్కడే మృతి చెందినది,ఈమె వయస్సు 50సంవత్సరాలు ఉంటాయి.మృతి చెందిన మహిళ నంద్యాల ప్రాంతానిక చెందినది గుర్తించారు.

## లక్షలు ఖర్చు అయిన ప్రజల నోట్లో దుమ్మే దుమ్ము



**నంద్యాల,జనవరి 27,ప్రభాతవార్తప్రతినిధి :** మున్సు పాల్టిలో ప్రజల అరోగ్యమే తమ ద్యేయము మీరు కట్టు పన్నులకు మీకు అన్ని విదాల సౌకర్యాలు కల్గించడానికి మున్సు పాల్టి ఎపుడు ముందు ఉంటుందని గొప్పలు చెబుతున్న మున్సుపల్ శాఖ అ మాటు మూడు నాళ్ల ముచ్చగా చేస్తున్నాయి.మున్సు పాల్టిలో సిబ్బంది కొరతను నివారించడానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మున్సు పాల్టిలో రోడ్ల మీద ఉన్నచయ మట్టిని దుమ్మును తొలగించడానికి సిబ్బంది అవసరము లేకుండా యంత్రాల ద్వారా త్వరిత గతిన పనులు చేయవచ్చు అనే ఉద్దేశ్యంతో కార్మికులు కడుపు కోట్టి శ్రమజీవులు బ్రతుకుల్లో యంత్రాలను పెట్టుతున్నారు. వాటిని కోసం లక్షలు వెచ్చిస్తున్నారు కాని అఇ మూడనాళ్ల ముచ్చటగా మారి మూలన పడుతున్నాయి.అలాంటిదే నంద్యాల మున్సు పాల్టిలో చోటు చేసుకుంది.,నంద్యాల మున్సు పాల్టిలో రోడ్డు మీద ఉన్న దమ్మును నివారించడానికి లక్షలు ఖర్చు చేసి యంత్రాన్ని కొనుగోలు చేశారు. అయితే అ యంత్రాము పట్టుమని 10 రోజులు గడువక ముందే మూలకు చేరింది.దీనితో ప్రజల అరోగ్య మే మా ప్రదమ కర్తవ్యం అనే మున్సు పాల్టి నినాదము మూడు నాళ్ల ముచ్చగా మారి మూలకు చేరింది.

## ఘనంగా శ్రీకృష్ణ దేవరాయుల 554వ జన్మదిన



**బనగానవల్లెరూరల్,జనవరి27,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలో శనివారం సాహితీ సమరంగాన సార్వభౌమా విజయనగర సామ్రా జ్యాధినేత,ఆంధ్ర భోజుడు శ్రీకృష్ణదేవరాయుల 554వ జయంతిని పురస్కరించుకుని బనగానపల్లె పట్టణ శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం ఆధ్వర యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.దేశ భాషలందు తెలుగులెస్స అని నినాదించిన మహారాజు,దక్షిణ భారతదేశం మొత్తాన్ని ఏకఛత్రాధిపత్యంగా పరిపాలన చేసిన హంపి విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణదేవ రాయుల వారు క్రీస్తు శకం 1471వ సంవత్సరం జనవరి 27వ తేదిన జన్మించారని చరిత్ర చెబుతుంది. శ్రీకృష్ణదేవరాయుల జన్మదినోత్సవం సందర్భంగా ఆ మహనీయుడిని స్మరించుకుంటూ కొండపేట శివాలయంలో శ్రీకృష్ణదేవరాయుల 554వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి కేక్‌కట్ చేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పట్టణ బలిజ సంఘం అధ్యక్షులు, కార్యద ర్శులు నీలి పుల్లన్న,సుబ్బారావు,గౌరవాధ్యక్షులు సూరా రామసుబ్బయ్య,ఉపాధ్యక్షులు కాపులపల్లె మహే ష్,సీనియర్ జర్నలిస్ట్ ఉప్పు రాజశేఖర్,ఎస్సార్బీసీ ప్రసాద్,జి.వి.కృష్ణ,ఆకుల శంతనుడు,నీలి వెంకట సుబ్బయ్య,పాలిటెక్నిక్ రాముడు,కొమ్ము రామకృష్ణ,కాఫీపొడి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో రాయలసీమ యూనివర్శిటికి కాంస్యపతకం



**కర్నూలు న్యూసిటి, జనవరి 27, ప్రభాతవార్త:** ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటి వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో రాయలసీమ యూనివర్శిటి కాంస్యపతకం కైవసం చేసుకుంది. చండీగడ్ యూనివర్శిటి మొహాలీలో జరుగుతున్న ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటి వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో రాయలసీమ యూనివర్శిటికి చెందిన అబ్దుల్లా 61 కేజిల విభాగంలో కాంస్యపతకాన్ని కైవసం చేసుకున్నారు. యూనివర్శిటి చరిత్రలో అఖిలభారత వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో పతకం సాధించడం ఇదే తొలిసారి. ఈసందర భంగా యూనివర్శిటి వైస్ ఛాన్సులర్ ప్రొఫెసర్ సుధీర్ ప్రేమ్‌కుమార్ అబ్దుల్లాను, కోచ్ యూసుఫ్‌ను అభినందించారు. త్వరలో జరగనున్న ఖేలో ఇండియా యూనివర్శిటి గేమ్స్‌లో స్వర్ణ పతకాన్ని లక్ష్యంగా పెట్టుకోవాలని వైస్ ఛాన్సు లర్ సూచించారు. యూనివర్శిటి రెక్టార్ ప్రొఫెసర్ సీవీ కృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సుందరానంద్ పుట్టా, స్పోర్ట్స్ డైరెక్టరు డా.కెవి శివకిశోర్, అబ్దుల్లాకు, కోచ్ యూసుఫ్‌కు అభినందనలు తెలిపారు.

## విద్యార్థులు విద్యతో పాటు విలువలు నేర్చుకోవాలి



**తుగ్గలి,జనవరి 27,ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి విద్యతో పాటు సమాజం పట్ల విలువలు నేర్చుకోవాలని విద్యాకమిటీ చైర్మన్ నాగరాజు అన్నారు. శనివారం మండల పరిధిలోని పెండేకల్ ఆర్‌ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ట్యాబులను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరేంద్ర ప్రసాద్,హాస్టల్ వార్డెన్ సుంకన్నలతో కలిసి అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థకు అమ్మఒడి,జగనన్న విద్యాదీవెన,వసతి దీవెన,విద్యార్థులకు జగనన్న గోరుముద్ద లాంటి పథకాలను ప్రవేశపెట్టి విద్యావ్యవస్థకు పెద్దపీత వేసిందన్నారు. మనం మన పిల్లలకు ఇచ్చే గొప్ప ఆస్తి చదువేనని ఆ దిశగా అడుగులు వేస్తూ ప్రపంచ స్థాయి విద్యకు పెద్దపీత వేస్తూ ఇంగ్లీష్ మీడియం బోధనను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చారన్నారు. దీంతో ప్రతి విద్యార్థి కూడా అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ముందడుగులు వేసి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు పాండురంగరాజుతో పాటు మరింతమంది ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుడికి వీల్ చైర్ పంపిణీ చేసిన కాకుబాళ్ నగేష్



**ఆదోనిలీగల్, జనవరి27, ప్రభాతవార్త;** ఆదోని ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్‌స అసోసియేషన్ (అవోపా) ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రపంచ ప్రమాద బాధితుల దినోత్సవం సందర్భంగా ఎన్నారై కాకుబాల్ నగేష్ ఓ వికలాంగుడికి వీల్‌చైర్‌ను శనివారం అందించారు. విద్యుత్‌శాఖలో పనిచేస్తూ ప్రమాదవశాత్తు రెండు కాళ్లను పోగొట్టుకున్న జయరాముడు అనే వ్యక్తికి స్వతహాగా ముందుకెళ్లే విధంగా ఖరీదైన వీల్‌చైర్‌ను పంపిణీ చేసినట్లు అవోపా సభ్యులు కాకుబాల్ నగేష్, ఆదోని పట్టణ అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్‌గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా దాత కాకుబాళ్ నగేష్ మాట్లాడుతూ ఇప్పటికే తాను ఎన్నో కంటి పరీక్షా శిబిరాలు, ఫర్టిలిటీ క్యాంపులు, వ్యాస్ కూలర్ తదితర మెడికల్ క్యాంపులు చేపట్టడం జరిగిందన్నారు. ఆదోని పరిసర గ్రామాల ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్నానని చెప్పారు. ఇందులో భాగంగానే వికలాంగులకు చేయూతనివ్వాలన్న సంకల్పంతో వీల్‌చైర్ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ సేవాభావంతో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అవోపా సెక్రటరీ మిరియాల శ్రీధర్, ఉపాధ్యక్షులు ప్రతాప్, ఈరన్నశెట్టి, ముఖ్య సలహాదారులు డైమండ్ రఘు పాల్గొన్నారు.

## షర్మిల పర్యటనను విజయవంతం చేద్దాం



**పెద్దకడబూరు,జనవరి 27,ప్రభాతవార్త:**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు,ఉమ్మడి ఏపి మాజీ ముఖ్యమంత్రి వైస్ రాజశఖర్‌రెడ్డి కూతురు వైఎస్ షర్మిల జిల్లా పర్యటనను విజయవంతం చేద్దామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష,కార్యదర్శులు ఆనంద్‌రాజు,జగదప్ప లక్ష్మణ్ణలు పిలుపునిచ్చారు.శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోకి షర్మిల రాకతో కార్యకర్తల్లో జోష్ వచ్చిందని ఈనెల 29న సోమవారం కర్నూలు జిల్లా పర్యటనకు వస్తుండడంతో వేలాదిమంది కార్యకర్తలు,నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.వైఎస్ హయాంలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధే తప్ప వైసిపి చేసిందేమీ లేదని విమర్శిం చారు.షర్మిల ఆధ్వర్యంలో కాం గ్రెస్ బలపడుతోందని చాలామంది టిడిపి.వైసిపి కార్యకర్త లు,నాయకులు కాగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్దంగా ఉన్నారన్నారు.ఎన్నికల నాటికి పార్టీలోకి వలసలు పెరుగుతాయన్నారు.మండలంలో వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో కర్నూలుకు రావాలన్నారు.

## ఎస్‌సి,ఎస్‌టి,బిసి,మైనార్టీల నమ్మకద్రోహి జగన్



**పత్తికొండ,జనవరి 27,ప్రభాతవార్త :** ఎస్‌సి,ఎస్‌టి,బిసి,మైనార్టీల నమ్మకద్రోహి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని ఎస్‌సి,ఎస్‌టి,బిసి,మైనార్టీల ప్రజాసంఘాల నాయకులు,ఎస్‌సి సెల్ జిల్లా నాయకులు ఉచ్చీరప్ప అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ రూ.7వేల కోట్ల ఎస్‌సి సబ్ ప్లాన్ నిధులు వృధా చేసి ఎస్‌సిలకు అన్యాయం చేశారన్నారు. ఎస్‌సి,ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులు పక్కదారి పట్టించి ఎస్‌సి,ఎస్‌టిలను మోసం చేశారన్నారు. కుల,మత బేధాలు లేకుండ చూస్తానని చెప్పిన సిఎం జగన్ ఎస్‌సి,ఎస్‌టి,బిసి,మైనార్టీలను విస్మరించారన్నారు. రానున్న ఎన్నికల్లో సిఎం జగన్ ఎస్‌సి,ఎస్‌టి,బిసిల సీట్లు మార్చారు తప్ప స్థానికంగా ఉన్న ఎస్‌సి,ఎస్‌టి,బిసి నాయకులను గుర్తించకుండ సుదూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులకు టికెట్లు ఇవ్వడం సరైంది కాదన్నారు. ఇలాంటి వ్యక్తి ఎస్‌సి,ఎస్‌టి,బిసి,మైనార్టీలకు న్యాయం చేస్తాడా అని ప్రశ్నించారు. ఓసి సీట్లు ఎక్కడ కూడా మార్చలేదని కేవలం ఎస్‌సి,ఎస్‌టి,బిసి,మైనార్టీల సీట్లు మాత్రమే మార్చరని ఇందులో వివక్ష లేదా అని అన్నారు. ఉదాహరణకు ఉమ్మడి కర్నూలు జిల్లాలో కోడుమూరు, నందికోట్కూరు టికెట్లను స్థానికులకు ఇవ్వకుండ ఇతరులకు ఇవ్వడం ఎంతవరకు సమంజసమన్నారు. సిఎం జగన్ నాలుగున్నరేళ్ల జగన్ పాలనతో రాష్ట్ర ప్రజలు విసుగెత్తిపోయారని రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారన్నారు.

## రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు శ్రీ రాజరాజేశ్వరి పాఠశాల విద్యార్థిని ఎంపిక



**గడివేముల, జనవరి27, ప్రభాతవార్త;** గడివేములలోని శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఆళ్లగడ్డ గ్రామానికి చెందిఈ.వైష్ణవి (డాటర్ ఆఫ్ ఈ.రామచంద్రుడు) గత సెప్టెంబర్‌లో జరిగిన ఎస్‌జిఎఫ్ క్రికెట్ క్రీడా పోటీల్లో అండర్-17 బాలికల బౌలింగ్ విభాగంలో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికయ్యి ంది. ఈనెల 26వ తేదీన జిల్లాస్థాయిలో బౌలింగ్‌లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన ఈ.వైష్ణవిని శనివారం పాఠశాల కరస్పాండెంట్ యం.రామేశ్వరరావు, ఏఓ యం.బి.యన్.రాఘవేంద్రరావు, యం. కృష్ణకాంత్, పీఈటీ ఉపాధ్యాయులు, అధ్యాపక బృందం విద్యార్థిని అభినందించారు. తమ పాఠశాలలో విద్యార్థులు క్రీడల్లో రాణించేలా శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. విద్యార్థిని రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక కావడం సంతోషంగా ఉందని చెప్పారు. క్రీడల్లో రాణించే విద్యార్థినికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు.

## తెదేపాలో చేరిన ఎసి శ్రీకాంత్‌రెడ్డి



**ఆదోని రూరల్,జనవరి 27,ప్రభాతవార్త :** మండల పరిధిలోని బసాపురం గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త,ఆర్‌సిసి రాష్ట్ర నాయకులు ఎసి శ్రీకాంత్‌రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరారు. శుక్రవారం తెదేపా జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువా వేసుకుని తెదేపా పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడును ఆయన స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఇక నుండి నాయుడన్న అడుగుజాడల్లో నడుస్తానని ఆదోని గడ్డపై తెలుగుదేశం జెండా ఎగురవేసి మీనాక్షినాయుడును గెలిపించుకుని చంద్రబాబునాయుడుకు కానుకగా తీసుకెళ్తామని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్య క్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు ఉమ్మి సలీం,తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఈవిఎంలపై అవగాహన కార్యక్రమం..



**ఆదోని,జనవరి 27,ప్రభాతవార్త :** ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవిఎం)వినియోగంపై విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సబ్ కలెక్టర్ శివనారాయణశర్మ ఆదేశాలు జారీ చేశారు. ఆదోని ఎలక్షన్ డిటి ఎయిజాజ్ అహ్మద్ ఈవిఎంల వినియోగంపై శనివారం పట్టణం లోని క్రాంతినగర్,లేబర్ కాలనీ,సాయి బాబా నగర్‌లో అవగాహన కేంద్రాన్ని ప్రారంభించారు. ఈవిఎంలు ఎలా పనిచేస్తాయనేది వార్డు ప్రజలకు వివరించారు. ఈవిఎంల వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని ఓటు వేసే విధానం తెలుసుకోవాలని అన్నారు. అనంతరం వార్డు ప్రజలకు ఈవిఎంల బ్యాలెట్ బాక్స్ ద్వారా ఓటు ఎలా వేయాలో చూపించారు. సూపర్‌వైజర్ కృష్ణ,బిఎల్‌ఓలు హైమావతి,నరసింహులు,ఉమ,ఆపరేటర్ జమీర్,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తా

:- ఆలూరు వైసిపి ఇంచార్జ్ విరుపాక్షి



**ఆలూరు,జనవరి 27,ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి తోడ్పాటును అందిస్తానని ఆలూరు వైసిపి ఇంచార్జ్ విరుపాక్షి అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆలూరు పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న దేవమ్మ అవ్వ ఆలయ నిర్మాణం కోసం రూ.30వేలను ఆలయ నిర్వాహకులకు అందచేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ విరుపాక్షిని ఆలయ నిర్వాహకులు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిన్న ఈరన్న, ప్రతాప్,ఈరప్ప,బంగ్లా ఈరప్ప,నీలకంఠ,సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జట్టుకు ఎంపికైన విద్యార్థిని అభినందించిన విట్టా రమేష్



**ఆదోనిటౌన్, జనవరి27, ప్రభాతవార్త;** పట్టణంలోని కిడ్డీస్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సంజన అండర్-17 స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ పోటీల్లో జిల్లా జట్టుకు ఎంపికయ్యింది. ఈ మేరకు తాలూకా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు విట్టా రమేష్, పులికొండ వెంకటేష్, కోచ్ బాలాజీలు క్రీడాకారిణి సంజనను అభినందించారు. ఈ సందర్భంగా విట్టా రమేష్ మాట్లాడుతూ గత రెండునెలల క్రితం కర్నూలులో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ పోటీల్లో జిల్లా జట్టుకు ఎంపికయ్యిందన్నారు. ఈనెల 29, 30, 31వ తేదీల్లో నరసారావుపేటలో జరిగే అంతర్‌జిల్లా పోటీల్లో కర్నూలు జిల్లా తరపున క్రికెట్ ఆడనున్నదని చెప్పారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్ల విద్యార్థిని జిల్లా జట్టు నుంచి రాష్ట్రజట్టుకు, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడాకారిణికి తాలూకా క్రికెట్ అసోసియేషన్, ఆర్ట్స్ కళాశాల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. వారితో పాటు క్రీడాకారిణి తండ్రి పంపాపతి పాల్గొన్నారు.

## కుటుంబాలు కలిసి ఉంటేనే జీవితం - దిశ మహిళా పోలీస్ డీఎస్పీ సుధాకర్‌రెడ్డి



**కర్నూలుకలెక్టరేట్,జనవరి27,ప్రభాతవార్త:** ఫ్యామిలీ కౌన్సిలింగ్ కేంద్రాల ద్వారా కుటుంబాలకు చక్కటి కౌన్సిలింగ్ ఇచ్చి వీలైనంత వరకు కుటుంబాలను కలపడానికే ప్రయత్నం చేస్తున్నామని దిశ మహిళా పోలీస్‌స్టేషన్ డీఎస్పీ ఐ.సుధాకర్‌రెడ్డి తెలిపారు.శనివారం కర్నూలు దిశ మహిళా పోలీస్‌స్టేషన్‌లో జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు డీఎస్పీ సుధాకర్‌రెడ్డి ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్‌ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యలతో,వివిధ కారణాలతో పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించే బాధితుల కుటుంబాలను కలిపేలా ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలో పోలీస్ అధికారులు కౌన్సిలింగ్ చేయాలని ఫ్యామిలీ కౌన్సిలింగ్ కేంద్రాల ద్వారా కుటుంబాలకు చక్కటి కౌన్సిలింగ్ చేసి జంటలను కలపాలని,భార్యాభర్తలు కలిసి ఉంటేనే కుటుంబాలు బాగుంటాయని పిల్లలను అనాధలు చేయకూడదని కౌన్సిలింగ్‌లో వివరించారు.ఈ విధంగా కౌన్సిలింగ్ చేసి ఎనిమిది జంటలను రాజీచేసి పంపడం జరిగిందని కుటుంబ కలహాలు,ఇతర కారణాలతో పోలీస్‌స్టేషన్‌కు వచ్చే వారిని ఫ్యామిలీ కౌన్సిలింగ్ చేస్తున్నమన్నారు.ఈ కార్యక్రమంలో దిశ మహిళా పోలీస్‌స్టేషన్ సీఐ లక్ష్మయ్య,డబ్ల్యూఎస్ఐ వి.టి.ఆశలత,హెడ్‌కానిస్టేబుల్ రామరాజు,పిసి నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమసేవా ప్రశంసాపత్రాలు అందుకున్న అధికారులు

--సహా ఉద్యోగుల అభినందనలు..



**వెల్దుర్తి,జనవరి27,ప్రభాతవార్త :** 75వ గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలు అందించి ప్రజల మన్ననలు పొందిన అధికారులకు జిల్లాకలెక్టర్ జి.సృజన, జిల్లా ఎస్పీ జి.క్రిష్ణకాంత్,జెసి నారపురెడ్డి మౌర్య,డిపి ఓ నాగరాజనాయుడు చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందుకున్నారు.వెల్దుర్తి మండల తహశీల్దార్ శివరాముడు, వెల్దుర్తి ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి,ఎస్‌బి హెడ్‌కానిస్టేబుల్ షేక్ ఖాజాహుస్సేన్,వెల్దుర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావులు జిల్లా అధికారుల చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసాపత్రాలను అందుకున్నారు.ఈ ఉత్తమసేవ ప్రశంసాపత్రాలు అందుకున్న అధికారులను తోటి ఉద్యోగులు ప్రత్యేకంగా అభినందించి పూలు,శాలువతో సన్మానించారు.

## విద్యాభివృద్ధికి రూ.15 లక్షల ఆర్థికసహాయం అందచేత

**వెలుగోడు, జనవరి27,ప్రభాతవార్త :** వెలుగోడు పట్టణంలోని జూనియర్ కళాశాలలోని ఉర్దూ మిడియం విద్యార్థులకు ఉపకార వేతనాలు మంజూరుకు రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ ,లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డు గ్రహీత ముల్లా అబ్దుల్‌కరీం అందచేశారు.శనివారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంఓ కళాశాల కరస్పాండెంట్ రత్నస్వామి మాట్లాడుతూ గత 13 సంవత్సరాల నుంచి కరీం ఫౌండేషన్ విద్యార్థుల ఉపకార వేతనాల మంజూరు ఆర్థిక సహాయం అందచేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో కరీం ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి అలీమ్,మాజి సర్పంచ్ సయ్యద్ సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌ఎంఎంఎస్‌కు మదిరె విద్యార్థిని ఎంపిక



**ఆదోనిటౌన్, జనవరి27, ప్రభాతవార్త;** జాతీయ ఉపకార వేతనం(ఎన్‌ఎంఎంఎస్) కోసం ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో ఆదోని మండలం మదిరె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని వై.మౌనిక ప్రతిభ చాటింది. ఈ మేరకు శనివారం ఆ విద్యార్థినిని హెచ్‌ఎం రత్నం, ఉపాధ్యాయ బృందం, పాఠశాల విద్యాకమిటీ సభ్యులు అభినందించారు. తమ పాఠశాలలో విద్యార్థులు ప్రవేశ పరీక్షల్లో రాణించేలా మంచి శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. బాగా చదివే ప్రతి విద్యార్థికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. చదువులో రాణించాలని పిలుపునిచ్చారు.

## సోషల్ మీడియాలో వస్తున్న కథనాలన్నీ అవాస్తవం

:- తహశీల్దార్ హుసేన్‌సాబ్



**హొళగుంద,జనవరి 27,ప్రభాతవార్త**

హొళగుంద గ్రామంలో స.నం 511/బి1 నందు ఉన్న 1ఎకరా22సెంట్ల భూ సమస్యపై గత రెండ్రోజుల నుండి సోషల్ మీడియాలో వస్తున్న కథనాలన్నీ అవాస్తవమని తహశీల్దార్ హుసేన్‌సాబ్,ఆర్ఐ దినోజ్ రాజశేఖరన్‌లు అన్నారు. శనివారం తహశీల్దార్ కార్యాలయంలో పొలానికి సంబంధించిన వారితో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ హొళగుందలోని స.నం 511/బి1 భూమి యజమానురాలు లద్దె సుమ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆ భూమికి సంబంధించిన రికార్డు పత్రాలను సమర్పించారన్నారు. ఆ భూమిపై మరియు సర్వేనంబర్‌పై ఉన్న ఒరిజినల్ పత్రాలన్నింటిని పరిశీలించినట్లు తెలిపారు. ఆ భూమి లద్దె సుమకు తన అత్త అయిన మహంకాళమ్మ ద్వారా తమకు సంక్రమించిందని తెలిపారు. ఆర్ఓఆర్,అడంగల్,పాత పసిలి నంబరు మరియు యజమానులు అందించిన రిజిస్టర్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి ఆన్‌లైన్,అడంగల్‌ను ఎక్కించడం జరిగిందన్నారు. ఈ భూమిపై గతంలో కోర్టు నుండి ఇంజక్షన్ ఆర్డర్ కూడా వచ్చిందని దానిని ఆధారంగా చేసుకుని లద్దె సుమకు ఆ భూమిని ఆన్‌లైన్‌లో 1బి అడంగల్ ఎక్కించడం జరిగిందని తదనంతరం భూ యజమాని లద్దె సుమ ఇతరులకు అమ్మకం జరిపారని తెలిపారు.

## నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షులు పాపన్న యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక



**బనగానపల్లె, జనవరి27,ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గంలోని యాదవ సామాజిక వర్గానికి ఆదర్శంగా,అండగా అనుక్షణం తన కుటుంబ సభ్యులుగా భావించి యాదవుల అభివృద్ధికి అలాగే రాజకీయ అభివృద్ధికి,విద్యాభివృద్ధికి ఎంతగానో తోడ్పాటు అందిస్తున్న పెద్దాయనా,మిత్రుడు,బంధువు పాపన్న యాదవ్ బనగానపల్లె నియోజకవర్గానికి ఏకగ్రీవంగా యాదవ సంఘం అధ్యక్షులుగా ఎన్నుకోవడం చాలా హర్షించదగ్గ విషయమని సంఘం సభ్యులు తెలిపారు.ఇందుకు సహకరించిన బనగానపల్లె నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బాలు యాదవ్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్ని సంఘం సభ్యులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడా కూడా యాదవ సామాజిక వర్గానికి మచ్చ లేకుండా తన సమాజం,తన కుటుంబం బనగానపల్లె నియోజకవర్గంలో ఉన్న ప్రతి యాదవ కుటుంబం నా కుటుంబంగా భావించి అనుక్షణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అనునిత్యం జగత్ గురువు ఎదువంశీయులు శ్రీకృష్ణ పరమాత్ముడిని ప్రార్థిస్తూ తిరుగులేని వ్యక్తిగా అందరికి ఆదర్శ ప్రాయుడిగా పాపన్న యాదవ్ ఎదగడం తమకు చాలా సంతోషింప కలుగజేసి విషయమని అనుక్షణం ఆయన బాటలోనే నడుస్తూ ఆయన నాయకత్వంలోనే తాము పనిచేసేందుకు సిద్దంగా ఉన్నామని సంఘం సభ్యులు తెలియజేశారు.

## కుటుంబాలు కలిసి ఉంటేనే జీవితం

కౌన్సిలింగ్ సెంటర్‌లో దిశా మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పి సుధాకర్ రెడ్డి



**కర్నూలు, జనవరి 27, ప్రభాతవార్త :** ఫ్యామిలీ కౌన్సెలింగ్ కేంద్రాల ద్వారా కుటుంబాలకు చక్కటి కౌన్సెలింగ్ ఇచ్చి, వీలైనంత వరకు కుటుంబాలను కలపడానికే ప్రయత్నం చేస్తున్నామని దిశా మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పి ఐ. సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు కర్నూల్ దిశా మహిళా పోలీస్ స్టేషన్‌లో దిశా మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి ఐ.సుధాకర్ రెడ్డి ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ నిర్వహించారు. చిన్న చిన్న సమస్యలతో చిన్న చిన్న కారణాలతో పోలీస్ స్టేషన్లను ఆశ్రయించే బాధితుల కుటుంబాలను కలిపేలా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలలో పోలీసు అధికారులు కౌన్సెలింగ్ చేయాలి. ఫ్యామిలీ కౌన్సెలింగ్ కేంద్రాల ద్వారా కుటుంబాలకు చక్కటి కౌన్సెలింగ్ చేసి జంటలను కలపాలన్నారు. కలిసి ఉంటేనే కుటుంబాలు బాగుంటాయని పిల్లలను అనాథలు చేయకూడదని జంటలకు తెలిపారు. చిన్నపాటి కారణాలతో విడిపోకూడదని సర్దుకుపోతేనే జీవితం అని 8 జంటలకు రాజీ చేసి కౌన్సెలింగ్ నిర్వహించారు. కుటుంబ కలహాలు, ఇతర కారణాలతో పోలీసుస్టేషన్‌కు వచ్చే వారిని ఫ్యామిలి కౌన్సెలింగ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దిశా మహిళా పోలీస్ స్టేషన్ సిఐ లక్ష్మయ్య, డబ్ల్యు ఎస్ఐ ఆశలత, హెడ్ కానిస్టేబుల్ రామరాజు, పీసీ నజీర్, డబ్ల్యూపిసిస్ రమాబాయి మరియు పుల్లమ్మ పాల్గొన్నారు.

## మార్కెట్‌యార్డులో ధర్నా



**కర్నూలు అర్బన్, జనవరి 27, ప్రభాతవార్త:** కర్నూలు వ్యవసాయ మార్కెట్‌యార్డులో ఏళ్ల గడుస్తున్నా హమాలి కార్మికుల సమస్యలు తీరడం లేదని, పాలక మండలి విఫలమయిందని మార్కెట్ యార్డు హమాలి సంఘాల గౌరవాధ్యక్షులు టీ రాముడు అన్నారు. శనివారం మార్కెట్‌యార్డు హమాలి యూనియన్ నాయకుడు ఎం వెంకటేశ్వర్లు అధ్యక్షతన లోడింగ్ అన్‌లోడింగ్ కోత, ఉల్లి, పట్టుబడి, పూల పట్టుబడి, బుడ్డలపట్టుబడి, చాట తదితర మహిళా హమాలి కార్మికులతో దాదాపు 500 మందితో మార్కెట్‌యార్డు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నాలో సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధకృష్ణ, శ్రామిక మహిళా జిల్లా కార్యదర్శి పి నిర్మల, గౌరవాధ్యక్షులు టి రాముడులు మాట్లాడుతూ మార్కెట్‌యార్డులో ఏళ్ళు గడుస్తున్నా కార్మికులకు యూనిఫాం, మహిళ హమాలిలకు గుర్తింపు ఐడి కార్డులు, మహిళలకు, పురుషులకు మరుగుదొడ్లు, త్రాగడానికి మంచినీళ్ళ ట్యాంకులు ఏర్పాటు చేయకపోవడం దారుణమన్నారు. చనిపోయిన కార్మికులకు ఇన్సరెన్స్ మంజూరు చేయాలని, టికెట్‌కు పంట దిగుబడి ఎక్కువగా రావడంతో ఎండలో రైతులు నిరీక్షించడం, జంబోషెడ్డు నిర్మాణం పూర్తిచేయాలని, మార్కెట్‌లో విద్యుత్ స్తంభాల తీగలు కిందకు ఉండడం వల్ల లోడింగ్ హమాలిల ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని కొత్త స్తంభాలు వేయాలని, దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని, మిర్చిమార్కెట్‌యార్డులో ఘాటు రాకుండా రోజు నీళ్ళు చల్లాలని, పలుమార్లు ధర్నాలు, ఈ విషయాలపై ఎన్నోసార్లు ర్యాలీలు నిర్వహించినా పట్టించుకోవడం లేదన్నారు. దాదాపు 2 వేల మంది కార్మికుల ఉండే చోట కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా ఉండడం సరైంది కాదని, పాలక మండలి నిర్లక్ష్యం వీడి కార్మికుల డిమాండ్లు తక్షణమే పరిష్కరించాలని తెలిపారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శి గోవింద్‌లకు అందజేశారు. ఈసందర్భంగా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ తాగునీటి ట్యాంకులు నాలుగుచోట్ల పెట్టిస్తామని, మరుగుదొడ్లకు నిధులు మంజూరయ్యాయని త్వరలో నిర్మాణం చేపడతామన్నారు. యూనిఫాం, గుర్తింపుకార్డులో త్వరలో ఇస్తామనా న్నరు. జంబోషెడ్డు నిర్మాణం వీలైనంత త్వరగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి సిహెచ్ సాయిబాబా, నాయకులు సుధాకరప్ప, కె ప్రభాకర్, ఉశేని వలి, హమాలి సంఘాల నాయకులు నాగరాజు, వెంకటస్వామి, దస్తగిరి, చిన్నబడేసా, రామకృష్ణ, మనోహర్, వెంకటేశ్వర్లు, ఎం నాగన్న, కృష్ణ, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ మీటర్లతో రైతుల రక్తం పీల్చుతున్న సీఎం జగన్..... ; మాండ్ర



మిడుతూరు, జనవరి27, ప్రభాతవార్త; రాష్ట్రంలో పొలాలకు విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేసి రైతుల రక్తం పీల్చుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఇంటికి పంపే ఆలోచనలో ప్రజలు ఉన్నారని నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి అన్నారు. మండలకేంద్రమైన మిడుతూరులో శనివారం రాత్రి మండల టీడీపీ పార్టీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జయహో బీసీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాండ్ర మాట్లాడుతూ వైకాపా అధికారం చేపట్టాక యువతకు ఒరిగిందేమి లేదన్నారు. గత ఎన్నికల ముందు మద్యపాన నిషేధం అమలు పరుస్తానని జగన్ మాట తప్పడమే కాకుండా ప్రజల ప్రాణాలను పణంగా పెట్టే నాసిరకంగా మద్యం సరఫరా చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారన్నారు. ముఖ్యంగా మిడుతూరు మండలానికి సాగునీరు అవసరమని నాకు గుర్తుందని, ఇక్కడికే కాదు నియోజకవర్గంలోన అవసరమయ్యే మండలాలకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తామని టీడీపీ పార్టీ అధికారంలోకి రాగానే ఈ హామీ నెరవేరుస్తామన్నారు. మిడుతూరు మండలంలోని అలగనూరు బ్యాలెన్స్ రిజర్వాయర్‌లో నీరు నిల్వ లేక దాదాపు నాలుగు సంవత్సరాలు కావొస్తుందని, రెండు కోట్లతో పూర్తి కావాల్సిన మరమ్మతులు సమయానికి నిధులు మంజూరు చేయకపోవడంతో ఇప్పుడు రూ.30 కోట్లు నిధులు కావాల్సిన అవసరం ఏర్పడిందని, రిజర్వాయర్‌లపై సీఎం జగన్ నిర్లక్ష్యానికి ఇదొక ఉదామరణ అని అన్నారు. బీసీల సంక్షేమం కోసం టీడీపీ పార్టీ అహర్నిశలు కృషి చేసిందని, నారా చంద్రబాబునాయుడుకొద్ది రోజుల్లో సీఎం పదవి చేపట్టబోతున్నాడని, ఆయన రాకతో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని, కాబట్టి టీడీపీ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు మనమంతా సైనికుల్లా పనిచేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మండల టీడీపీ కాతా రమేష్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీ పార్టీ హయాంలో రాష్ట్రం సస్యశ్యామలమై ఉండేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ గుండం రమణారెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు గిత్త జయసూర్య, రెడ్డివారి వెంకటేశ్వర్‌రెడ్డి, వంగాల శివరామిరెడ్డి, మనోహర్‌రెడ్డి, ఇద్రెస్, మాజీ సర్పంచ్ నాగేంద్ర, సుభాన్, పలచాని మహేశ్వర్‌రెడ్డి, మొహిద్దీన్, బీసీ నాయకులు తిరుపాల్, మహానంది, శివప్రసాద్, వెంకటేష్, రవీంద్ర, సుధాకర్, మహేష్‌నాయుడు, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రహదారి భద్రత నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలి

:- సబ్ కలెక్టర్ శివనారాయణశర్మ



**ఆదోని రూరల్,జనవరి 27,ప్రభాతవార్త :** రహదారి భద్రత నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలని సబ్ కలెక్టర్ శివనారాయణశర్మ అన్నారు. శనివారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా వాక్ థాన్ ర్యాలీని సబ్ కలెక్టర్ శివనారాయణశర్మ జెండా ఊపి ప్రారంభించారు. వాక్ థాన్ ర్యాలీ సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి సాయిబాబా గుడి సమీపం మీదుగా టుటౌన్ పోలీస్‌స్టేషన్ వరకు నిర్వహించారు. అనంతరం భీమాస్ ప్రధాన కూడలిలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శిశిరదీప్తి ప్రతిజ్ఞ చేయించారు. మాట్లాడుతూ రహదారి నాగరికతకు చిహ్నం,ప్రయాణం ప్రగతికి సాంకేతికం,సాంకేతిక యుగవారసులమైన మనకు ప్రయాణం తప్పనిసరి అవసరం,ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ట్రాఫిక్ పోలీసులను గౌరవిస్తూ,వివేచనతో వాహనాలను వినియోగించుకోవడం మన కర్తవ్యమన్నారు. కావున జీబ్రా క్రాసింగ్ దగ్గర మాత్రమే రోడ్డు దాటడం బస్సు ఆగినప్పుడు మాత్రమే ఎక్కడం,దిగడం వంటివి చేయాలన్నారు. ప్రాణం ఎంతో విలువైనదని హెల్మెట్,సీటు బెల్టు లేకుండ మితిమీరిన వేగంతో నిర్లక్ష్యంతో అవగాహన రాహిత్యంతో వాహనాలు నడపడం ప్రమాదమని దిద్దుకోలేని తప్పు చేసిన వారవుతామన్నారు. తగిన వయసు లేకుండా,లైసెన్స్ లేకుండా,సెల్‌ఫోన్ మాట్లాడుతూ,మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపడం జీవితాలను నాశనం చేస్తుందన్నారు. రహదారులు నీడనిచ్చే చెట్లతో మెరిసిపోవాలి తప్ప రక్తపు మరకలతో తడిసిపోకూడదని నిజ్ఞతతో వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ శివ నారాయణస్వామి,ఆర్టీఓ నాగేంద్ర,ఎంవిఐ శిశిరదీప్తి,అసిస్టెంట్ ఎంవిఐ సుధాకర్‌రెడ్డి,సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు తేజమూర్తి,గోపినాథ్,మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపిలో విలువ లేకనే టిడిపిలో చేరికలు : మాండ్ర



**నందికొట్కూరుటౌన్, జనవరి 27, ప్రభాతవార్త :** వైసిపి పార్టీలో విలువ లేకపోవడంతోనే ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని నంద్యాల టిడిపి పార్లమెంట్ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. మండలంలోని అల్లూరు గ్రామంలో శనివారం పగిద్యాల మండలం నెహ్రూనగర్ గ్రామానికి చెందిన లోకానందరెడ్డి ఆధ్వర్యంలో పలువురు వైసిపి కార్యకర్తలు మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మాండ్ర శివానందరెడ్డి మాటా ్లడుతూ గత ఎన్నికల్లో వైసిపి అధినేత జగన్మోహన్‌రెడ్డి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరడంతో ప్రజలు నమ్మి అవకాశం ఇస్తే, ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా కేవలం ధనార్జనే ధ్యేయంగా పని చేయడంతో రాష్ట్రం అభివృద్ధికి నోచుకోకుండా పది సంవత్సరాలు వెనక్కి వెళ్లిందన్నారు. ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చకపోవడంతో ప్రజలకు ఆ పార్టీపై విసుగెత్తిపోయారన్నారు. విజయ్, మహబూబ్‌బాష, మద్దిలేటి, చిన్న వెంకటేశ్వర్లు, మౌలాలి, మహేష్‌తో పాటు పలువురు టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జయసూర్య, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు గౌరవ పురస్కారం



## అందుకున్న ఐసీడీఎస్ అధికారిణి సుజాత

**నంద్యాల, జనవరి 27, ప్రభాతవార్త:** తన వృత్తి ధర్మంలో అహర్నిశలు శ్రమించి ప్రజలకు సేవలందించి ఉత్తమ సేవలకు అధికారులు గౌరవ పురస్కారం అందుకున్నారు. నంద్యాల ఐసీడీఎస్ గ్రేడ్-1 సూపర్‌వైజర్ సుజాత స్త్రీ శిశు సంక్షేమంలో తనదైన శైలిలో సేవలు అందించి ఉన్నతాధికారుల మన్ననలు పొందారు. సూపర్ వైజర్ సుజాత సేవలను గుర్తించిన ప్రభుత్వం నంద్యాల జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పురస్కారం అందించింది. ఈమేరకు నంద్యాల జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ టి.రాహల్‌కుమార్‌రెడ్డి, ఎస్పీ కె.రఘువీర్‌రెడ్డిలు సుజాతను అభినందించి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. పురస్కారం అందుకున్న అధికారిణి సుజాత మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా అధికారుల చేతుల మీదుగా పురస్కారం అందుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఈ పురస్కారం తనను మరింత ఉత్సాహంగా ప్రజలకు సేవలందించేందుకు ప్రోత్సహించిందన్నారు. కాగా సుజాత నంద్యాల పట్టణంలో సీనియరు జర్నలిస్టుగా పనిచేస్తున్న కనకరాజు కుమార్తె కావడం తమ జర్నలిస్టు కుమార్తెకు ఉత్తమ పురస్కారం లభించడంతో జర్నలిస్టులు సుజాతను ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే రోజుల్లో తన కుమార్తె మరిన్ని విజయాలను చేజిక్కించుకోవాలని జర్నలిస్టు కనకరాజు ఈసందర్భంగా ఆకాంక్షించారు.



## బిసిలకే ఎంఎల్ఏ సీట్లు కేటాయించాలి

### - బిసి ఐక్యవేదిక నాయకులు

**మంత్రాలయం,జనవరి 27,ప్రభాతవార్త:** రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో పార్టీలకతీతంగా బిసిలకే ఎంఎల్ఏ సీట్లు కేటాయించాలని బిసి కులాల ఐక్యవేదిక జెఏసి అధ్యక్షులు శ్రీనివాస్‌నాయుడు,బిసి ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు అన్నారు.శనివారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో బిసికులాల రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఫిషర్‌మెంట్ కో-ఆపరేటివ్ సొసైటీ మాజీ డైరెక్టర్ నవీన్‌కుమార్,మాధవరం రామకృష్ణారెడ్డిలు మాట్లాడుతూ బిసిలంతా ఐక్యమత్యమై కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు.రాబోయే ఎన్నికల్లో బిసిల సత్తా

## అభివృద్ధి చూసి ఓర్వలేకే ప్రతిపక్షాల విమర్శలు

### - భూ పంపిణీని అడ్డుకున్న మాజీ ఎమ్మెల్యే బీసీ - ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**కొలిమిగుండ్ల,జనవరి27,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఓ వైపు సంక్షేమం మరో వైపు అభివృద్ధి పరుగులు పెడుతుంటే అది చూసి ప్రతిపక్షాలు ఓర్వలేకే విమర్శలు చేస్తున్నారని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం కొలిమిగుండ్ల మండలంలోని పెద్దవెంతుర్ల గ్రామంలో రూ.46లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే కాటసాని,ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డితో కలిసి ప్రారంభించారు.బనగానపల్లె నియోజకవర్గంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు.కొలిమిగుండ్ల మండలంలో పేద ప్రజలకు భూ పంపిణీ కార్యక్రమం చేపడుతుంటే మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ద న్‌రెడ్డి కోర్టుకు వెళ్లి అడ్డుకున్నారని ఎమ్మెల్యే కాటసాని ఆరోపించారు.సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధిని కొనసాగిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. పెద్దవెంతుర్ల గ్రామంలో గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో 260 మంది పేదలకు పట్టాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ప్రస్తుతం నూతనంగా మరో 60 మందికి భూపంపిణీ పట్టాలు అందించనున్నట్లు వెల్లడించారు.వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ఓటువేసి ముఖ్యమంత్రిగా మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకుంటేనే రా ష్ట్రంలో సంక్షేమం,అభివృద్ధి కొనసాగుతాయన్నారు.ఎన్నికలు సమీపిస్తుండడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు మరోసారి ప్రజలను మోసం చేయడానికి గ్రామాల్లో తిరుగుతున్నారని తేదేపా గెలిస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని ఎమ్మెల్యే కాటసాని పేర్కొన్నారు.తెలుగుదేశం పార్టీ నాయకులకే గ్యారెంటీలేదని వారు ప్రకటించిన పథకాలకు ఇక ఎక్కడ



గ్యారెంటీ ఉంటుందని ఎమ్మెల్యే కాటసాని ప్రశ్నించారు. ప్రజలు మోసపోకుండా సంక్షేమం,అభివృద్ధి అందిస్తున్న వైఎస్ జగన్‌కే అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో సాయికృష్ణ,వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి,లాయర్ మహేశ్వరరెడ్డి,పెద్ద వెంతుర్ల వెంకటేశ్వరరెడ్డి,కొలిమిగుండ్ల మండల వైసీపీ యువజన సంఘం అధ్యక్షులు పేరం నందకిషోర్‌రెడ్డి,నందిపాడు గురివిరెడ్డి,నాగిశెట్టిపల్లె ఈశ్వరయ్య,ఎర్రగుడి సర్పంచ్ కంబగిరి స్వామి,ఎర్రగుడి వెంకటేశ్వరరెడ్డి,కోటపాడు ఈశ్వరరెడ్డి,పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న పథకాలే మళ్లీ వైకాపాను గెలిపిస్తాయి

### - కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి



**కోడుమూరు, జనవరి 27, ప్రభాతవార్త :** గత ఐదేళ్ల వైకాపా పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలుపర్చిన పథకాలే వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైకాపాను గెలిపిస్తాయని కోడుమూరు నియోజకవర్గ నాయకులు,కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి ఆశాబావం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక స్నేహ వినాయక కళ్యాణమండపంలో వైసీపీ నిర్వహించిన సిద్ధంకార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కోట్ల హర్షవర్ధనరెడ్డి మాట్లాడుతూ మరో రెండు నెల్లల్లో మళ్లీ కురుక్షేత్ర యుద్ధం ప్రారంభం అవుతోందని, ఆ యుద్ధానికి వైకాపా సర్వం సిద్ధం అయ్యిందన్నారు. ఈ యుద్ధంలో వైకాపా శ్రేణులంతా ఏకమై ప్రతిపక్ష పార్టైన తెలుగుదేశం పార్టీని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో రా ష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ పరిష్కరించారని, అందుకే ధైర్యంగా ఎన్నికల్లో ప్రజల ముందుకు వైకాపా వెళ్లి ఓటునుఅడిగే హక్కును సాధించుకున్నామన్నారు. వైకాపా ప్రభుత్వం చెప్పింది చేసిందని, తాము సాధించిన సంక్షేమ పథకాలే వైకాపాను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు వైకాపా ఇన్‌చార్జ్ ఆదిమూలపు సతీష్, జడ్పీటీసీ సభ్యులు బరుసు రఘునాథ్‌రెడ్డి,కోడుమూరు వైకాపా నాయకులు క్రిష్టారెడ్డి,రవికుమార్‌రెడ్డి,ఈశ్వరరెడ్డి,శ్రీనివాసరెడ్డి,వెంకటగిరి వేణుగోపాల్‌రెడ్డి, కోడుమూరు మండల వైసీపీ కన్వీనర్ రమేష్‌నాయుడు,జీతూరి ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిసిల కోసం బాబు చేసింది శూన్యం



- దివంగత నేత వైఎస్ హయాంలోనే బిసి కుటుంబాలు ఉన్నతస్థాయి
- జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో బిసిలంటే బ్యాక్‌వర్డ్ కాదు బ్యాక్‌బోన్‌లా నిలిచారు
- గోరుమానుకొండను బంగారు కొండను చేస్తామన్న నాయకులు ఎక్కడ
- ఎంబాయిని ముంబాయి చేశారా
- మంత్రి ఎక్కడన్నవారికి బిల్డింగ్‌ల్లో రోడ్లల్లో చూడండి కనిపిస్తాడు
- రూ.48కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి బుగ్గన

**బేతంచెర్ల,జనవరి27,ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిసిలకు ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ మాది అని చెప్పుకుంటున్న చంద్రబాబు కేవలం ఆదరణ పథకాల్లో ఆయా కులాల పనిముట్లు ఇచ్చి వారి భవిష్యత్ తరాలు అలాగే ఉండిపోవాలని కాంక్షిస్తే దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఫీజు రీఎంబర్స్‌మెంట్ ప్రకటించి ఆ కుటుంబాల్లో ఆర్థిక స్వావలంబనకు పునాది వేసిన వ్యక్తి అని అలానే ప్రస్తుత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బిసిలే బ్యాక్‌బోన్‌గా భావించి అన్ని రంగాల్లోను ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని దీనిని ప్రజలే గమనించాలని ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని గోరుమానుకొండ వద్ద రూ.48కోట్లతో నిర్మించిన ఎంఎస్‌ఎంఈ,ఐటీఐ,మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి,రాష్ట్ర అధికారులు,ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ఆవరణంలో ఏర్పాటుచేసిన బహిరంగసభలో ఆయన ప్రజలను,విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.రాష్ట్రంలో బిసి రెసిడెన్షియల్ 105 పాఠశాలల్లో బేతంచెర్ల మహాత్మా జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాల అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో అందరి కృషి ద్వారా నిర్మించుకోవడం జరిగిందన్నారు.అలాగే ఐటీఐ ద్వారా సాంకేతిక విద్యను అందించడంతోపాటు పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఉపాధి కల్పించేలా ఎంఎస్‌ఎంఈ ద్వారా శిక్షణ ఇచ్చేందుకు ఐటీఐ,ఎంఎస్‌ఎంఈ భవనాలను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు.ఇలా కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు కళ్ల ముందు కనిపిస్తున్నా ఇన్‌చార్జ్‌లమంటూ చెప్పుకుంటూ తిరిగే ప్రతిపక్ష నాయకులు అభివృద్ధి ఎక్కడ అని ప్రశ్నించడం ఏమిటని అన్నారు.గ్రామ గ్రామానికి వేసిన రహదారులు కనిపించడంలేదా,పాఠశాలలు,కళాశాలలు,షిప్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం ప్రతిపక్ష నాయకులకు కనిపించడంలేదా అని ఉద్వేగభరితంగా ఆయన ప్రశ్నించారు.అలాగే బిల్లసర్గం గుహలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.గోరుకల్లు రిజర్వాయర్ ద్వారా నియోజకవర్గంలో సిమెంట్‌నగర్ మొదలుకుని తాడిపత్రి సమీపంలోని లోయలో ఉన్న కొలుపల్లి వరకు మినరల్ వాటర్ అందిస్తున్న ప్రాజెక్టును పూర్తి చేయడం కనిపించడంలేదా అన్నారు.దేశంలో ఎక్కడలేని విధంగా ఒకే నియోజకవర్గంలో ప్రారంభమై అదే నియోజకవర్గంలో ముగింపు అయ్యే నేషనల్ హైవే 340బి రోడ్డును రూ.750కోట్లతో వేస్తున్నది వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు.కళ్లేదుటే ఇన్ని ఉన్నా కల్లబొల్లి మాటలు చెప్పడం ఏమిటన్నది ప్రజలే గుర్తించాలన్నారు.బిసి కులాల పార్టీ అని 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉందంటూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బిసిల కోసం చేసింది ఆదరణ పథకమని పేరుపెట్టి కేవలం ఆ కుటుంబాలకు రజకులకు ఇస్త్రీ పెట్టె,నాయిబ్రాహ్మణులకు వారి వృత్తికి తగిన సామాగ్రిని ఇలా ప్రతి బిసి కులానికి వారి వృత్తి తగిన సామాగ్రిని అందించి భవిష్యత్తు తరాలు అలాగే ఉండిపోవాలన్నది వాస్తవం కాదా అన్నారు.అదే దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఫీజు రీఎంబర్స్‌మెంట్ పేరుతో బిసి కులాలకు ఉన్నత చదువులు చదుకునేందుకు అవకాశం కల్పించి వారి కుటుంబాలను ఆర్థికంగా ఎదిగేందుకు పునాదులువేసి నేడు ఆ కుటుంబాలు ఉన్నతస్థాయికి చేరుకున్నది వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు.ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బిసి కులాలను అన్ని రంగాల్లో ప్రాధాన్యత ఇచ్చి బిసి అంటే బ్యాక్‌వర్డ్ క్యాస్ట్ కాదు బ్యాక్‌బోన్ అని నిరూపించారని ఆయన అన్నారు.మంత్రి ఎక్కడ అని ప్రశ్నించే ప్రతిపక్ష నాయకుల్లారా చేసిన అభివృద్ధి పనులైన రహదారుల్లో,భవనాల్లో చూస్తే కనిపిస్తాడన్నారు.పనిచేసేవాడు ఎప్పుడు పనిమీదనే ఉంటాడన్నారు .వీటన్నింటిని గుర్తేరగని ప్రతిపక్ష నాయకుల కల్లబొల్లి మాటలను నమ్మవద్దని హితవు పలికారు.గోరుమానుకొండను బంగారు కొండ చేస్తామన్న బిసి నాయకులు కనీసం ఒక్క నిర్మాణం చేసిన పాపానపోలేదన్నారు.కేవలం మాటలు చెప్పడం తప్ప పనిచేయని నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని హితవు పలికారు.హామీల పేరు చెప్పి గద్దెనెక్కే నాయకులు చెప్పిన ప్రతిమాట అమలు చేసిన నాయకులు ఎవరన్నది ప్రజలే గుర్తేరిగి రాబోయే ఎన్నికల్లో మీకు సేవలు అందించేవారికే పట్టం కట్టండని ఆయన కోరారు.ఆయనతోపాటు ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి, గోరుమానుకొండ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు,బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి,మహాత్మా జ్యోతిబాపూలే సొసైటీ సెక్రటరీ,విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్,ఉపాధి విభాగం ఐఏఎస్ అధికారిణి నవ్య, ఐఏఎస్ అధికారి సత్యనారాయణ,నంద్యాల జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి,జ్యోతిబాపూలే పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు,డీఈవో సుధాకర్‌రెడ్డి,ఎంఈవో సోమశేఖర్,తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి,ఎంపిడివో వెంగన్న,ఐటీఐ ప్రిన్సిపాల్ సూరయ్య,డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి,సీఐ ప్రియతమ్‌రెడ్డి,అధికారులు,ప్రజాప్రతినిధులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దేవకాంత్‌కు అవార్డు రావడంపై హర్షం

### జిల్లాలోని పలువురు జర్నలిస్టుల అభినందనలు

**కర్నూలు, జనవరి 27, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా సమాచార శాఖలో పనిచేస్తున్న దేవకాంత్‌కు రిపబ్లిక్ డే సందర్భంగా అవార్డు రావడంపై అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. కర్నూలు నగరంలోని సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న ఆయనను శనివారం పలువురు జర్నలిస్టులకు కలిసి అభినందనలతో ముంచెత్తారు. 75 వ గణతంత్ర వేడుకలలో ఆయనకు బెస్ట్ ఎంప్లాయ్‌గా జిల్లా కలెక్టర్ డాక్టర్. జి సృజన అవార్డు అందించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన పాత్రికేయులు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ సమాచార శాఖ ఉపసంచాలకులు కె.జయమ్మ సూచనల మేరకు పాత్రికేయులకు అందుబాటులో ఉంటూ మంచి సేవలు అందిస్తున్నారన్నారు. ముఖ్యంగా వీఐపీల పర్యటనలలో దేవకాంత్ అందించే సమాచారం చాలా విలువైనదన్నారు. అదే క్రమంలో అక్రిడేషన్లు, ఇతర దరఖాస్తుల సమయంలో చాలామంది పాత్రికేయులకు ఆయన అందించే సహకారం బాగుంటుందన్నారు. దేవకాంత్‌కు అవార్డు రావడం సంతోషించదగ్గ విషయమని కొన్ని జర్నలిస్టు యూనియన్ల నాయకులు పేర్కొన్నారు. ఇదేవిధంగా ఆయన జర్నలిస్టులకు అందించే సహకారం కొనసాగాలని మరెన్నో అవార్డులు అందుకోవాలని అన్నారు.

## బాబు పర్యటనను విజయవంతం చేయండి

:- ఆలూరు తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ

**ఆలూరు,జనవరి 27,ప్రభాతవార్త :** నేడు పత్తికొండలో జరగబోయే రా..కదలిరా.. కార్యక్రమానికి విచ్చేస్తున్న తెదేపా అధినేత,మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు పర్యటనను విజయవంతం చేయాలని ఆలూరు తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ పిలుపునిచ్చారు. శనివారం ఆలూరులోని తెదేపా పార్టీ కార్యాలయంలో తెదేపా,జనసేన కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుజాతమ్మ మాట్లాడుతూ ఉదయం 11గంటలకు ఆలూరులోని తెదేపా కార్యాలయం వద్దకు తెదేపా నాయకులు,కార్యకర్తలు చేరుకోవాలన్నారు. తెదేపా కార్యకర్తలందరికి ఆస్పరి రైల్వేగేటు దాటిన తర్వాత కుడిపక్కన గ్యాస్‌గోదుమ దగ్గర భోజన వసతి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతిఒక్కరు తప్పకుండ అక్కడ భోజనం చేసుకుని తమ తమ వాహనాల్లో పత్తికొండలో చంద్రబాబు బహిరంగకు హాజరు కావాలని కోరారు.

**నేడు జరిగే చంద్రబాబు పర్యటన జయప్రదం చేయాలి :-** తెదేపా రాష్ట్ర కార్యదర్శి వైకుంఠం మల్లికార్జున చౌదరి నేడు పత్తికొండలో జరుగనున్న రా..కదలిరా.. కార్యక్రమానికి విచ్చేస్తున్న తెదేపా అధినేత చంద్రబాబునాయుడు పర్యటనను జయప్రదం చేయాలని తెదేపా రాష్ట్ర కార్యదర్శి వైకుంఠం మల్లికార్జున చౌదరి పిలుపునిచ్చారు. శనివారం మల్లికార్జునచౌదరి మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10గంటల లోపు ఆలూరు పట్టణంలోని ఎల్లార్తి రోడ్డు నందు ఉన్న తమ నివాసానికి నియోజకవర్గంలోని తెదేపా నాయకులు,కార్యకర్తలు చేరుకోవాలని కోరారు. అక్కడి నుండి పత్తికొండలో జరిగే రా..కదలిరా..కార్యక్రమానికి పెద్దసంఖ్యలో బయల్దేరి తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు.

## నందికొట్కూరు టీడీపీ అభ్యర్థిగా గిత్త జయసూర్య



**మిడుతూరు, జనవరి27, ప్రభాతవార్త;** నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు గిత్త సూర్యను ఎంపిక చేసినట్లు నందికొట్కూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు మాండ్ర శివానందరెడ్డి ప్రకటించారు. మండల కేంద్రమైన మిడుతూరులో శనివారం రాత్రి జయహో బీసీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాండ్ర మాట్లాడుతూ టీడీపీ పార్టీ తరపున గిత్త జయసూర్యను ఎమ్మెల్యే అభ్యర్థిగా రంగంలోకి దింపుతున్నట్లు ప్రకటించారు. పార్టీ తరపున నిర్వహించిన సర్వేలో గిత్త జయసూర్యనే మొదటి స్థానంలో ఉన్నాడన్నారు. ఇక టీడీపీ అధిష్టానం అధికారికంగా త్వరలో ప్రకటించనున్నదని మాండ్ర చెప్పారు. ఈ సందర్భంగా గిత్త జయసూర్య మాట్లాడుతూ మాండ్ర శివానందరెడ్డి నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ కోసం ప్రజల కోసం పనిచేస్తానని, అందరికీ కృతజ్ఞతలు తెలపుతున్నానని చెప్పారు.

## అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి..

:-కొట్టి చంపారంటున్న బంధువులు..:-కేసు నమోదు పోస్టుమార్టం తరలింపు..



**కోసిగి, జనవరి 27, ప్రభాతవార్త** మండల కేంద్రమైన కోసిగిలో వడ్డె రాముడు(40) అనే భవన నిర్మాణ మేస్త్రీ శనివారం అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు.. అయితే మృతుడిని కొట్టి చంపారని బంధువులు ఆరోపిస్తుండగా పోలీసులు మాత్రం కింద పడినప్పుడు గుండెపోటుతో మృతి చెందిఉంటాడని భావిస్తున్నారు.. కాగా మృతుడు వడ్డె రాముడు గత కొంత కాలంగా భవనాలను నిర్మిస్తు మేస్త్రీగా పనులు చేస్తు కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.. ఈ నేపథ్యంలో కొంత మందితో విరోదం కలిగి ఉన్నట్లు తెలుస్తుండగా వారే పథకం ప్రకారం హత్య చేసి ఉంటారని భార్య పద్మావతి ఆరోపిస్తోంది.. రైల్వే గేట్ సమీపంలో వడ్డె రాముడు మృతి చెందిన పరిస్థితిని పోలీసులు గమనించి పరిసరాలాను పరిశీలించారు.. కింద పడిపోయిన రాముడికి ఎలాంటి గాయాలు లేవని, ఫిట్స్ వచ్చిన సమయంలో కింద పడినప్పుడు అకస్మత్తుగా గుండెపోటు వచ్చి ఉంటుందని, దీంతో నోటిలో నుంచి ముక్కులో నుంచి రక్తం కారిందని పోలీసులు వివరిస్తున్నారు.. కానీ మృతి చెందిన వడ్డె రాముడికి ఫిట్స్ రావని, ఆరోగ్యంగా ఉన్న వ్యక్తికి ఎలా గుండెపోటు వస్తుందని బంధువులతో పాటు భార్య తెలుపుతుందోంది.. రాముడిని తనకు వ్యతిరేకంగా ఉన్న వారే ఒంటరిగా వస్తున్న సమయంలో కొట్టి చంపారని బంధువులు అనుమానం పడుతున్నారు.. కాగా మృతి చెందిన రాముడు గురించి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోస్టుమార్టం నిమిత్తం ఆదోని ప్రభుత్వాసుపత్రికి తరలిస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ ప్రభాకర్ తెలిపారు.. పోస్టుమార్టం నివేదికను అనుసరించి కేసును నమోదు చేయాల్సి ఉంటుందని, అప్పటి వరకు అనుమానస్పద మృతిగానే వ్యవహరిస్తామని తెలిపారు..

## నగర ప్రజల నీటి సరఫరాకు అంతరాయం

**కర్నూలు మున్సిపల్, జనవరి 27, ప్రభాత వార్త:** మునగాలపాడు నందు గల సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద శనివారం ఉదయం ఒకవ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతదేహాన్ని వెలికితీయడానికి అశోక్ నగర్ ఫిల్టర్‌బెడ్స్‌నకు నీటి సరఫరా చేయు 1200 ఎంఎం డై పైపులైన్ యొక్క నీటి సరఫరాను నిలిపివేయాల్సిందిగా కోరారు. దీంతో నగర ప్రజలకు నీటి సఫరాకు అంతరాయం ఏర్పడునని నగరపాలక సంస్థ అధికారులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**కొలిమిగుండ్ల, జనవరి27,ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలంలోని బెలుం గ్రామ సమీపంలో ప్రధాన రహదారి పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన విషాదకర సంఘటన శనివారం చోటు చేసుకుంది.అవుకు మండలం చెర్లోపల్లె గ్రామానికి చెందిన బూర్గుల కంబగిరి(39) పని నిమిత్తం కొలిమిగుండ్ల మండలం కనకాద్రిపల్లె గ్రామానికి మోటర్ సైకిల్ పై వెలుతుండగా తాడిపత్రి నుండి బనగానపల్లె వైపు వెలుతున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది.దీంతో తీవ్ర గాయాలతో కంబగిరి అక్కడికక్కడే మృతి చెందాడు.కొలిమిగుండ్ల ఎస్ఐ రమేష్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లెకు తరలించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్‌రెడ్డి వెల్లడించారు.

## డిఇఓకు ఘనంగా రిటైర్మెంట్ సన్మానం



**కర్నూలు విద్య, జనవరి 27, ప్రభాతవార్త:** ఈనెల 31న రిటైర్ కాబోతున్న డిఈఓ రంగారెడ్డి డైట్‌లో అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు.డైట్ ప్రిన్సిపాల్ వసుంధరా మాట్లాడుతూ డిఈఓ సేవలను కొనియాడారు. డిఈఓ రంగారెడ్డి మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో పనిచేయడం ఆనందంగా ఉందన్నారు. కర్నూలు జిల్లా ఉపాధ్యాయుల ప్రేమాభిమానాలు మరిచిపోలేనివని విద్యార్థుల మధ్య రిటైర్మెంట్ ఫంక్షన్ చేసుకోవడం చాల ఆనందంగా ఉందని తెలిపారు. డిఈఓ సేవలను డైట్ అధ్యాపకులు గోవింద్, శంషోద్దీన్, జనార్ధన్‌రెడ్డి, అయూబ్‌లు మెచ్చుకున్నారు.

## 29న వైఎస్ షర్మిల రాక

### - డీసీసీ అధ్యక్షులు బాబురావు



**కర్నూలుకలెక్టరేట్, జనవరి27,ప్రభాతవార్త:** నూతనంగా ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా నియమితులైన వైఎస్ షర్మిల ఈనెల 29వ తేదిన కర్నూలులో పర్యటించనున్నారని జిల్లా డీసీసీ అధ్యక్షులు కె.బాబురావు మరియు నంద్యాల డీసీసీ అధ్యక్షులు లక్ష్మినంసింహయాదవ్‌లు శనివారం తెలిపారు.ఈ సందర్భంగా నంద్యాల డీసీసీ అధ్యక్షులు లక్ష్మినరసింహ యాదవ్ మాట్లాడుతూ 29వ తేది మధ్యాహ్నం 3గంటలకు కర్నూలులో వైఎస్ షర్మిల పర్యటిస్తారని ఈ సందర్భంగా ప్రత్యేకంగా రూట్‌మ్యాప్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని కడప నుండి నేరుగా కర్నూలు పట్టణంలోని నంద్యాల చెక్‌పోస్టు నుండి సీ క్యాంప్, ఆనువత్రి, రాజ్‌విహార్, అశోక్‌నగర్ మీదుగా స్థానిక తనిష్క్ ఫంక్షన్‌హాల్ నందు కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని షర్మిలమ్మ రాక ప్రధాన ఉద్దేశ్యం రాబోవు ఎన్నికల్లో కార్యకర్తలకు దిశానిర్దేశం చేసి పార్టీలో నూతన ఉత్తేజాన్ని నింపడం కోసం వస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షులు సుధాకర్‌బాబు,పీసీసీ కార్యదర్శి దామోదర రాధాకృష్ణ,ఆంధ్రప్రదేశ్ మైనార్టీ అధ్యక్షులు కొత్తపేట మున్నా,ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గుప్తా,ఐఎన్‌టీయుసీ అధ్యక్షులు బతుకన్న,కాంగ్రెస్ పార్టీకార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్దిలేటిస్వామిని దర్శించుకున్న న్యాయమూర్తులు



**బేతంచెర్ల,జనవరి27,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయాన్ని హైకోర్టు జడ్జిలు సురేష్‌రెడ్డి,శ్రీనివాసరెడ్డి, హరినాథ్,జిల్లా జడ్జి ఎన్.శ్రీనివాసరావు,డోన్ న్యాయమూర్తులు రాహుల్ అంబేద్కర్,కోర్టు సిబ్బంది శనివారం దర్శించుకున్నారు.ముందుగా ఆలయ ఈవో పాండురంగారెడ్డి,చైర్మన్ బి.సీతారామచంద్రుడులు న్యాయమూర్తులకు వేదపండితులచే పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి శేషవస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలను స్వామివారి మెమొంటోను వారికి అందజేశారు.